నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శుక్రవారం 10 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 10, 2023 | MEDAK | పేజీలు PAGES : 12




గజ్వేల్ ఐవోసీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

## గుబాళించిన గులాబీదండు

### గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ నామినేషన్ దాఖలు

- పూలవర్షం కురిపించిన నాయకులు, కార్యకర్తలు
- ఘన స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు
- ప్రచార రథంపై అభివాదం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్
- భారీగా ద్విచక్ర వాహనాల ర్యాలీ
- పెద్దఎత్తున తరలివచ్చిన బీఆర్‌ఎస్ శ్రేణులు



గజ్వేల్‌లో ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

**గజ్వేల్ పట్టణం గులాబీమయమైంది.** గులాబీదండు గుబాళించింది. బైక్‌ర్యాలీలతో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. గురువారం ఉదయం ఎర్రవల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి సీఎం కేసీఆర్ హెలికాప్టర్‌లో గజ్వేల్‌కు చేరుకున్నారు. హెలిప్యాడ్ దిగిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రత్యేక కాన్వాయ్‌లో ఐవోసీ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి రెండుసెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సీఎం కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ప్రచార రథంపై నుంచి సీఎం కేసీఆర్ ప్రజలకు అభివాదం చేశారు. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్, కేసీఆర్ జిందాబాద్, జైకేసీఆర్ అంటూ పెద్దఎత్తున జనం నినాదాలు చేశారు. గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. సీఎం పర్యటన గులాబీ శ్రేణుల్లో కొత్తజోష్‌ను నింపింది.

*– గజ్వేల్, నవంబర్ 9*

4

8





నామినేషన్ సెట్‌ను రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న మెదక్ నియోజకవర్గ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి, మంత్రి హరీశ్‌రావు, నేతలు

## మెదక్‌లో.. రాష్ట్రంలో హ్యాట్రిక్ ఖాయం

- బీఆర్‌ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు
- మెదక్‌లో పద్మాదేవేందర్‌రెడ్డి గెలుపు తథ్యం
- రాష్ట్రంలో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- మెదక్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి నామినేషన్

**'మెదక్‌లో పద్మాదేవేందర్‌రెడ్డి గెలుపు..** రాష్ట్రంలో కేసీఆర్ గెలుపును ఎవరూ ఆపలేరు. ఈ రెండు కూడా ఖాయమైపోయాయి. ఇంత మంచిగా కేసీఆర్ ప్రజలకు ఏం కావాలో ఆలోచిస్తూ, పనిచేస్తున్నప్పుడు.. ఇతర పార్టీలకు ఓటేసి రిస్క్ ఎందుకు తీసుకోవాలి అని రాష్ట్ర ప్రజలు ఆలోచిస్తున్నారు. ఏది కావాలన్నా సీఎం దగ్గరకు వెళ్లి తెచ్చిస్తామనే భరోసా ఉన్నది. కాంగ్రెసోళ్లు ఏది కావాలన్నా ఢిల్లీకి పోవాలే. అక్కడ నుంచి తెచ్చుకోవాలే'.. అని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం మెదక్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

*– మెదక్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ)*

8

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలే..



ముద్దాపూర్‌లో మాట్లాడుతున్న మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి

- సీఎం కేసీఆర్‌తోనే తండాలకు స్వయంప్రతిపత్తి
- కాంగ్రెస్‌లో ఎప్పటికీ తెగని కుర్చీల కొట్లాట
- మైనంపల్లికి ఇప్పుడే మెదక్ ఎందుకు గుర్తొచ్చింది?
- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- పాపన్నపేట మండలంలో ఎన్నికల ప్రచారం

8

## మాటకారికి.. మంచిమనిషికి మధ్య పోటీ



మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ నామినేషన్ సందర్భంగా గులాబీమయమైన దుబ్బాక

- మంచి మనసున్న ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలి
- దవాఖాన నుంచి వచ్చి నామినేషన్ వేసే పరిస్థితి రావడం బాధిస్తున్నది..
- కొత్త ప్రభాకర్‌రెడ్డికి గులాబీ శ్రేణులు, ప్రజలంతా అండగా నిలవాలి
- ఉమ్మడి మెదక్ జిల్లాలో పదికి పది సీట్లు గెలుస్తాం..
- తెలంగాణలో హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ పక్కా
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి హాజరు
- దవాఖాన నుంచి అంబులెన్సులో నేరుగా దుబ్బాక రిటర్నింగ్ కార్యాలయానికి వచ్చిన ప్రభాకర్‌రెడ్డి
- గులాబీమయంగా మారిన దుబ్బాక

నిపుణ IVలో..



దుబ్బాకలో నామినేషన్ వేసేందుకు వీల్‌చైర్‌లో వెళ్తున్న కొత్త ప్రభాకర్‌రెడ్డి